# ఆదిలాబాద్ వార్త



మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

సోమవారం 22, సెప్టెంబర్ 2025




# నిస్వార్థ సేవకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ

బోథ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించిన నిస్వార్థ సేవకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. 1969లో తొలి దశ పోరాటంలోని కీలక పాత్ర పోషించి మంత్రి పదవిని వదులుకున్న త్యాగశీలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు మెరుగు భోజన్న, నర్సయ్య, ప్రధాన కార్యదర్శి అనిల్ మాసం, మాజీ జడ్పిటిసి సంధ్యారాణి, చట్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొమురం భీం జిల్లా

# వ్యవసాయాధికారి సస్పెండ్

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



యూరియా పంపిణీ పర్యవేక్షణలో నిరక్ష్యం వహించిన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాసరావును సస్పెండ్ చేస్తూ ఆ శాఖ డైరెక్టర్ గోపి శనివారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా నుంచి వచ్చిన నివేదికల మేరకు జిల్లాలో యూరియా పంపిణీ విషయంలో సమాచారం ఇవ్వడంలో నిరక్ష్యం వహించిన ఆయనకు క్రమశిక్షణ చర్యల కింద విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధికారి పేర్కొన్నారు. ఈయన స్థానంలో సిర్పూర్(యు) వ్యవసాయ సహాయ సంచాలకులు వెంకటికి ఇన్చార్జి జిల్లా వ్యవసాయాధికారిగా బాధ్యతలు అప్పగిస్తున్నట్లు సమాచారం. సిర్పూర్ (టి) మండలం భూపాలపట్నం గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి యూరియా పంపిణీ చేస్తుండగా పోలీసులు పట్టుకున్న విషయం కారణం చేతనే జిల్లా వ్యవసాయాధికారి సస్పెన్షన్ కు గురయినట్లు తెలుస్తోంది. ముందస్తు సమాచారం లేకుండా జిల్లా కేంద్రంను వదిలి వెళ్లరాదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రైతుకు చెరువంత కష్టం..



- ఎవరిదీ శాపం.. రైతులదా..? అధికారులదా..?
- తూతూ మంత్రంగా పనులు చేశారని రైతుల ఆగ్రహం
- అలుగుకు గండితో నీట మునిగిన వరి పంట

దిలావర్పూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల కేంద్రంలోని చెరువులకు ఓ ప్రత్యేకత ఉంది. అన్నీ కూడా గొలుసు కట్టు చెరువులు కావడం విశేషం. కానీ ప్రస్తుతం చెరువులు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. మండలంలోని మాడేగాం గ్రామం ఘాట్ పైన మిషన్ భగీరథ ప్లాంట్ నెలకొల్పబడింది. అయితే దీని నుండి దిగువకు వస్తున్న నీరు కొత్త చదువులోకి చేరుతుంది. దీంతో గ్రామస్తుల పంట పొలాలు నీటిలో మునిగి సేద్యం చేయడానికి వీలు లేకుండా 100 ఎకరాలకు పైగా తుంగ మొలిచాయి. అంతేకాకుండా తూము మరమ్మతులకు వచ్చింది. అయితే గత మూడేళ్లుగా అధికారులకు విజ్ఞప్తి చేయగా ఈ ఏడు మరమ్మతులకు నోచుకుంది. కానీ సరైన పనులు చేయలేదని నీరు బయటకు రావడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అలుగుకు గండిపడటం వల్ల ఆయకట్టు కింద మిగతా 2లో..



# స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం

- ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు కుమార్ దీపక్

నస్పూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమని మంచిర్యాల జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల పద్మనాయక కల్యాణ మండపంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు మిగతా 2లో..

# బతుకమ్మ వేడుకలు విజయవంతం చేయాలి

- తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి

నస్పూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

ఈనెల 23న శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలో తెలంగాణ జాగృతి, హెచ్ఎంఎస్ యూనియన్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన చారి కోరారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరులతో మాట్లాడుతూ, ఈ బతుకమ్మ వేడుకలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని, 2008వ సంవత్సరంలో మొదటిసారి తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ జాగృతి పాత్ర కీలకమని, బతుకమ్మను గల్లీ నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కుతుందని, ఖతర్ లండన్ లో నిర్వహించే బతుకమ్మ వేడుకలకు కవిత హాజరవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కామారెడ్డి జిల్లా కన్వీనర్ సంపత్ గౌడ్, సింగరేణి జాగృతి అధ్యక్షులు వెంకటేష్, జాగృతి జిల్లా నాయకులు ఐద ప్రశాంత్, రత్నాకర్ రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, మేడి శేఖర్, బొగ్గుల సాయి కృష్ణ, వంశీ, ఈట రాకేష్, వినయ్, మోనిక్ తదితరులు పాల్గొన్నారు.



# స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయం

(మొదటిపేజీ తరువాయి)

చేసిన మెగా రక్తదాన శిబిరంలో సొసైటీ జిల్లా చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా గర్భిణులకు ప్రసవ సమయంలో, రోడ్డు ప్రమాదాలకు గురైన వారికి అత్యవసర పరిస్థితుల్లో, సికిల్‌సెల్, తలసేమియా వ్యాధి గ్రస్తుల ప్రాణాలు కాపాడవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని, శరీరంలో నూతన రక్తం పెంపొంది ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సికిల్‌సెల్, తలసేమియా బాధితులకు రక్తం అవసరం ఎప్పటికీ ఉంటుందని, యువత రక్తదాన శిబిరాలలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రజల ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని తెలిపారు. పోలీస్, ఇతర శాఖల వారీగా స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో రక్తదాన శిబిరాలు నిర్వహించి యూనిట్లను సేకరించి ప్రజల ప్రాణ రక్షణలో వినియోగించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రక్తదాతలకు ధ్రువ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కార్మిక పక్షపాతి పుచ్చకాయల నర్సయ్య

**- సీపీఐ నస్పూర్ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య**

**నస్పూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

కార్మికుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసి, పలు హక్కులు సాధించిన పుచ్చకాయల నర్సయ్య కార్మిక పక్షపాతి అని సీపీఐ నస్పూర్ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య అన్నారు. ఆదివారం శ్రీరాంపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో పుచ్చకాయల నర్సయ్య 31వ వర్ధంతి పురస్కరించుకొని సీపీఐ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఐ నస్పూర్ మండల కార్యదర్శి మాట్లాడుతూ, ఒక పర్యాయం తాళ్లపల్లి సర్పంచ్‌గా పనిచేసి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రజాక్షేత్రంలో తనదైన ముద్ర వేసుకున్న నర్సయ్యను కొంతమంది అతివాదులు కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. నర్సయ్య స్ఫూర్తితో పలువురు సీపీఐ నాయకులు ప్రజాప్రతినిధులుగా గెలిచి నస్పూర్ మండల అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కారుకూరి నగేష్ లింగం రవి, పట్టణ కార్యదర్శి పూజారి రామన్న, మండల బీసీ సాధన సమితి అధ్యక్షుడు బొడ్డు లచ్చన్న, పట్టణ సహాయ కార్యదర్శి కొత్తపల్లి మహేష్, మాజీ ఎంపీటీసీ లింగమూర్తి, నాయకులు నూకల రాజన్న, జక్కం మొగిలి, సర్వ శ్రీనివాస్, పుల్ల రమేష్, రౌతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన బెల్లంపల్లి పట్టణంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు 65వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కాంగ్రెస్ మైనార్టీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పట్టణంలోని కాంటా చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి, పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ గౌస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఎర్ర ఆదర్శవర్ధన్ రాజు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు తొంగల మల్లేష్, మాజీ ఎంపీటీసీ గూట్ల వెంకటలక్ష్మీ, హైకోర్టు అడ్వకేట్ మహమ్మద్ ఇమ్రాన్‌లు మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన ఘనత ప్రేమ్‌సాగర్ రావు దేనని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్న ప్రేమ్ సాగర్ రావుకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంపుల శంకర్, పెద్ది శ్రీనివాస్, కొండపల్లి నర్సింగ్, అచ్చెశివ, మీర్జా యాకూబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు చెరువంత కష్టం..

(మొదటిపేజీ తరువాయి)

ఉన్న పొలాలు నీటమునిగాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. చెరువు కట్ట పనులు పూర్తిగా చేయలేదని, అది కూడా వర్షాకాలంలోనే మొదలుపెట్టి తాత్కాలికంగా చేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిని రైతులు కలువగా ఈ సమస్యకు పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులకు సూచించిన విషయం తెలిసిందే. అయితే ఇక్కడ మరో విషయం ఏమిటంటే చెరువుల కింద చివరి ఆయకట్టు వరకు నీరు వెళ్లేలా ఉన్న చిన్న చిన్న కాలువలు ప్రస్తుతం కబ్జాకు గురి చేయబడ్డాయి. దీని ద్వారా కూడా కొంత సమస్య వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఈ విషయంపై మండల ఇరిగేషన్ ఏఈ గంగాధర్ అధికారికి వివరణ అడగగా మాడేగాం గ్రామంలో నెలకొల్పిన మిషన్ భగీరథ ప్లాంట్ నుండి వచ్చే వ్యర్థపు నీరు చెరువులోకి చేరడంతో చెరువు సామర్థ్యం కంటే నీరు ఎక్కువ కావడంతో తుమ్ నుండి నీరు రాకపోవడంతో అటు ప్రజలు ఇటు ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు ఇరిగేషన్ డిపార్ట్ నుండి కొన్ని నిధులతో కొత్త తుమ్ నిర్మాణం చేసాము. అంతకుముందు



చెరువులో చేరుతున్న మిషన్ భగీరథ నీరు వెళ్లేందుకు జెసిబి సహాయంతో గ్రామస్తులు కాలువ చేయడం జరిగింది. ప్రస్తుతం దానిని మూసివేయడంతో చెరువులో నీరు ఎక్కువగా చేరి అలుగు కు గండిపడడంతో ఒక్కసారిగా నీరు బయటకు వచ్చి చెరువు దగ్గరలో ఉన్న పంట పొలాల్లో చేరి నీటా మునిగిందని ఆయన పేర్కొన్నారు. ఇదంతా మిషన్ భగీరథ నీరు రావడం వల్లనని ఆయన సమాధానం తెలిపారు. ఈ విషయంపై మిషన్ భగీరథ ప్లాంట్ ఏఈ సునీల్ అధికారిని అడగగా ఈ విషయం తమ వరకు వచ్చిందని స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. తాగునీటి కొరకు ఒక కోటి 20 లక్షల నీటిని వినియోగించగా దానిలో మిషన్లను శుభ్రం చేశాక మిగిలిన 4 లక్షల నీరు వ్యర్థంగా వెళ్ళిపోతుందన్నారు. ఈ నీరు ఒకే చెరువులో చేరడం వల్ల సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ నీటిని రెండు మూడు గ్రామాల ప్రజలు వాడితే ఈ సమస్య ఉండదని ఆయన తెలిపారు. ఈ సమస్య పరిష్కారంకై పై అధికారుల ఆదేశాల మేరకు కృషి చేస్తున్నామని తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

**బోథ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

మండలంలోని కంటిగాం గ్రామానికి చెందిన నందు కేశవ్‌కి సీఎం సహాయనిధి కింద మంజూరైన 48000లు విలువగల చెక్కును ఆదివారం కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ అందజేశారు. అనంతరం బోథ్ మండలంలోని సాయి నగర్ కాలనీకి చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు చట్ల ఉమేష్, మాజీ ఎంపిటిసిలు కుర్మే మహేందర్, రజియా బేగం, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొల్ల రాజు, కార్యకర్తలు ఉన్నారు.



## భారీ సెట్టింగ్‌తో దుర్గా మండపం

**బోథ్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

నేటి నుంచి నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం అవుతాయని దుర్గా కమిటీ అధ్యక్షుడు పాలిక రమేష్ అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రత్యేక సెట్టింగ్లతో దుర్గా మండపాన్ని అందంగా ముస్తాబు చేస్తున్నటువంటి శ్రీ మాత ఈవెంట్స్ ఈ ఏడాది కలకత్తా మాత సెట్టింగ్ తో అందంగా ముస్తాబు చేశారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే సోమవారం ఉదయం 11 గంటల నుండి దేవి శోభయాత్ర మొదలవబోతుందని భక్తులందరూ శోభయాత్రలో పాల్గొనాలని దుర్గా కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేష్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు విరాళం

**సారంగాపూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

నిర్మల్ శాసనసభ్యులు మహేశ్వర్ రెడ్డి పుట్టినరోజు ఈనెల 22న ఉండడంతో తమ నాయకునిపై అభిమానంతో తమ పాఠశాలకు విరాళం ఇవ్వాలనుకున్నారు. కానీ పాఠశాలకు దసరా సెలవులు రావడంతోముందస్తుగా తను చదువుకున్న వైకుంఠాపూర్ ప్రభుత్వ పాఠశాలకు 20వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. వాటిని పాఠశాలలోని పిల్లల అవసరాలనిమిత్తం కోసం విరాళం ఇచ్చినట్లు బిజెపి మండల ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీకాంత్ చందు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ నాయకులు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు గంగన్న,రాజు, శివశంకర్, దేవేందర్, ప్రకాశ్,తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

**ఆసిఫాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త**

కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పద్మశాలీ సేవాసంఘం జిల్లా అధ్యక్షులు ఇరుకుల ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో బాపూజి 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం రాజీలేకుండా పోరాడిన మహానీయులని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. మహానీయుని విలక్షణ జీవితశైలి ప్రతి ఒక్కరికి అనుస్మరనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం బాపూజీ ఆశయాల సాధన కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘనాయకులు శ్రీకాంత్, లింగయ్య, చిప్ప సురేష్, ఇరుకుల మంగ, పుష్పలత, సునీత, క్రాంతి, రేవతి, శైలేందర్, మోహన్, తిరుపతి, ధర్మయ్య, రమేష్, వెంకటేష్, రవీందర్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## బురదలో పడి గీత కార్మికుడు మృతి

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం మాల గురజాల గ్రామంలో కళ్ళు గీసి వస్తుండగా ఓ గీత కార్మికుడు బురదలో ప్రమాదవశాత్తు పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు లోకి వచ్చింది. తాళ్ల గురజాల ఎస్సై రామకృష్ణ కథనం ప్రకారం మాల గురజాల గ్రామానికి చెందిన పోతుగంటి శంకర్ (65) శనివారం ఉదయం 6 గంటల ప్రాంతంలో ఈత చెట్లు గీసేందుకు ఇంట్లో నుంచి వెళ్ళాడు. చెట్లు గీసి ఇంటికి తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో బురదలో పడిపోయాడన్నారు. దీంతో శంకర్ గౌడ్ ముక్కులో, నోట్లోకి నీరు చేరిపోయి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతదేహాన్ని పరిశీలించి కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య లక్ష్మీ, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

### పత్తి పంటను ధ్వంసం చేసిన

# అటవీశాఖ అధికారులపైన చర్యలు తీసుకోవాలి

**- తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం**

వేమనపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



ఆదివాసులు ఎంతో కష్టపడి వేసుకున్న పత్తి పంటలను నాశనం చేసిన అటవీశాఖ అధికారులపైన కేసు నమోదు చేసి విధుల నుండి తొలగించాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వేమనపల్లి మండలం కల్లంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసిలు పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. శుక్రవారం రోజున సిడం లక్ష్మణ్,సిడం సమ్మయ్య,ఆలం శ్రీనివాస్‌ల పంటలను ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సాగర్ వాచర్ బొట్టు వెంకటీ రవిలతో కలిసి ఎవరు లేనీ సమయంలో పంటలను ధ్వంసం చేశారు.సంఘటన స్థలాన్ని సందర్శించి పరిశీలించిన పిమ్మట ఎర్మ పున్నం మాట్లాడుతూ ఆదివాసీలపైన అటవీశాఖ అధికారులు వారు వేసుకున్న పంటలను ధ్వంసం చేయడానికి ఇక్కడి పాలకులే కారణమని అన్నారు.సిడం లక్ష్ముుుుు ్మణ్ పత్తి మొక్కలను పూర్తిగా విరిచి నేల మట్టం చేశారు.రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద ఆదివాసీలను అటవీశాఖ అధికారులు ఇంత కర్కశంగా వ్యవహరిస్తూ ఉంటే పాలకులు నోరు మెదపకపోవడం ఆదివాసీలపైన ఈ ప్రాంతంలో ఉన్న రాజకీయ నాయకులు వారి ఓట్ల కోసం మాత్రమే వారిని వాడుకొని ఆపద సమయంలో ఆదుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. అటవీశాఖ అధికారుల దాడులు నిరంతరం ఆదివాసులపైన జరుగుతూనే ఉన్నాయి. కానీ, ఆదివాసుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేకు ఆదివాసీలు అంటే పట్టింపు లేదనీ ఇప్పటికైనా స్థానిక రాజకీయ నాయకులు ఆదివాసీలపైన జరుగుతున్న దాడులను ఖండించి ఆదివాసీలకు అండగా ఉండాలని లేనియెడల వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పవలసి వస్తుందని హెచ్చరించారు. అటవీశాఖ అధికారుల తీరును మార్చుకొని ఆదివాసీలపైన దాడి చేసి పంటలను ధ్వంసం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.ఇట్టి విషయం కొరకు వివరణ అడగడానికి ప్రయత్నించగా కల్లంపల్లి బీట్ ఆఫీసర్ సాగర్ ఫోన్ కనెక్ట్ కాలేదు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు తలండి ముత్తయ్య,కర్పెద శ్రీనివాస్,సిడం సుశీల,సిడం చంద్రశేఖర్,పోడు రైతులు పాల్గొన్నారు.



## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆదరణ

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త:

వరదల వల్ల తీవ్ర నష్టం చెందిన ఆర్యవైశ్య కుటుంబాన్ని ఆదుకోవాలన్న సంకల్పంతో బెల్లంపల్లి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ ఆదేశాల మేరకు, బాబుక్యాంపు బస్తీకి చెందిన బోనగిరి సత్యనారాయణకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఇటీవల కురిసిన వర్షాలకు బోనగిరి సత్యనారాయణ గృహంలో నీరు చేరి రేకులు గోడలు దెబ్బతినడంతోపాటు ఆహారధాన్యాలు, వస్త్రాలు పనికిరాకుండా పోయాయి. ఈ సమాచారం తెలుసుకున్న వాసవి క్లబ్ స్పందించింది. ఆర్థిక సహాయాన్ని పాత బస్టాండ్ వాసవి క్లబ్ కార్యాలయంలో ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేషన్ వైస్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి బాల సంతోష్, బెల్లంపల్లి అధ్యక్షులు సామా మహేష్, పూర్వ అధ్యక్షులు శ్రీనివాస్, రీజన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ తదితరులు కలిసి బాధిత కుటుంబానికి అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

**● ఎంసిపిఐయు పార్టీ నాయకుల డిమాండ్**

బెల్లంపల్లి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త



బెల్లంపల్లి పట్టణంలోని ఎంసీపీఐయు పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంసిపిఐయు పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి నియోజకవర్గం లోని 6 మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి బెల్లంపల్లి పట్టణంలో మాత్రం ఇందిరమ్మ ఇండ్లను కేటాయించక పోవడం అనేది చాలా బాధాకరం. బెల్లంపల్లి నియోజకవర్గంలోని ఆరు మండలాల ప్రజలు ఓట్లు వేస్తేనే గెలిచారా అని మేము ప్రశ్నిస్తున్నాం. బెల్లంపల్లి పట్టణంలో ప్రజా పాలన కార్యక్రమం అని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి బెల్లంపల్లి పట్టణ ప్రజలకు ఆశ చూపారే తప్ప ఇంతవరకు ఇందిరమ్మ ఇండ్ల మాటే కరువైందని, ఎంతోమంది నిరుపేదలు ఇందిరమ్మ ఇండ్ల కోసం కండ్లలో వత్తులు వేసుకొని ఎదురు చూస్తున్నారని, వెంటనే బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ స్పందించి బెల్లంపల్లి పట్టణంలోని 34 వార్డులలో వున్న ప్రజలకు పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, బెల్లంపల్లి మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, తోగరి రాహులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

కెరమెరి, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

కెరిమెరి సబ్ స్టేషన్ పరిధిలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 10 గంటల నుండి 12 గంటల వరకు రెండు గంటలసేపు 33 కెవి కెరమెరి ఫీడర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయము ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

## జీవో నెంబర్ 12 ను సవరించాలి

ఆసిఫాబాద్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

జీవో నెంబర్ 12ను సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే సంక్షేమ నిధులను ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వంగూరి రాములు స్పష్టం చేశారు. భవన నిర్మాణ కార్మికుల జిల్లా మహాసభలను పురస్కరించుకొని ఆదివారం జిల్లా కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని అనుభవజ్ఞులైన ట్రేడ్ యూనియన్ నాయకులతో నియమించాలని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు బదిలీ చేసిన 346 కోట్ల రూపాయలను తిరిగి తీసుకోవాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు కనీసం 9000 పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని పలు డిమాండ్లు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు వెల్ఫేర్ బోర్డు నిధులను తమ ఇష్టానుసారం బదిలీ చేసి ఖర్చు పెట్టడం జరుగుతుందని ఆరోపించారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజేందర్, శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలకిషన్, జిల్లా కార్యదర్శి అశోక్, 15 మండలాల్లో ఉన్న భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




# కార్మికుల గుండెల్లో చిరస్మరణీయుడు పుచ్చకాయల నర్సయ్య

**✻ ఏఐటీయూసీ నాయకులు ముస్కె సమ్మయ్య, ఎస్‌కె బాజీ సైదా**

నస్పూర్, సెప్టెంబర్ 21, ప్రభాతవార్త

సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోసం పరితపించిన కార్మిక నేత పుచ్చకాయల నర్సయ్య కార్మికుల గుండెల్లో చిరస్మరణీయుడని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిప్యూటీ జనరల్ సెక్రటరీ ముస్కె సమ్మయ్య బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కె బాజీ సైదాలు అన్నారు. ఆదివారం పుచ్చకాయల నర్సయ్య 31వ వర్ధంతి పురస్కరించుకొని నర్సయ్య భవన్ లో ఏఐటీయూసీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు మాట్లాడుతూ, పి. నర్సయ్య చేసిన పోరాటాల ఫలితంగానే గని ప్రమాదంలో మరణించిన బదిలీ కోల్ పిల్లర్ కార్మికుల వారసులకు డిపెండెంట్ ఉద్యోగం హక్కు వచ్చిందని, 190 మస్టర్ల నిబంధనతో సంబంధం లేకుండా ఇంక్రిమెంట్లు అమలు చేయించారని, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికై ఆర్.కె 6, అరుణక్క నగర్ ప్రాంతవాసులకు మోలిక వసతులు కల్పించారని పేర్కొన్నారు. పి. నర్సయ్య ఆశయ సాధనకు ఏఐటీయూసీ శ్రేణులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సిపిఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య, జిఎం కమిటీ సభ్యులు నాగభూషణం, బద్రి బుచ్చయ్య, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి లింగం రవి, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ ప్రధాన కార్యదర్శి అప్రోజ్ ఖాన్, పిట్ కార్యదర్శులు మురళీ చౌదరి, సదానందం, గునిగంటి నర్సింగ్ రావు, ఆకుల లక్ష్మణ్, సంఘం సదానందం, నాయకులు మూఢ సుధాకర్, రమణ, రవీందర్, కారుకూరి నగేష్, మొగిలి లక్ష్మణ్, తౌటం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

